విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, ఆగస్టు 2025

సురవరం సుధాకరరెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

సీపీఐ సీనియర్ నాయకుడు ఐదుకల్లు రవీంద్రనాథ్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: వామపక్షాల ఐక్య ఉద్యమాల కోసం తన జీవిత చరమాంకం వరకు కృషిచేసిన కమ్యూనిస్టు పార్టీ యోధులు సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ సీనియర్ నాయకులు ఐదుకల్లు రవీంద్రనాథ్ కొనియాడారు. సీపీఐ అగ్ర నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. శుక్రవారం అనంతపురంలో సీపీఐ కార్యాలయంలో మధ్య తరగతి విభాగం కన్వీనర్ కె.చెన్నకేశవ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ముందుగా సురవరం చిత్రపటానికి నివాళలర్పించి, 2 నిమిషాలు మౌనం పాటించిన అనంతరం రవీంద్రనాథ్ మాట్లాడుతూ 1970లో తనకు సుధాకర్ రెడ్డి పరిచయమని విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు సల్పిన ఉద్యమకారుడని గుర్తు చేశారు. జాతీయ నాయకుడిగా క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా రాజకీయ శిక్షణ తరగతులలో సురవరం ప్రసంగానికి ఎందరో కార్యకర్తలు ఆకర్షితులయ్యారని గుర్తు చేశారు. 1975లో తాను రష్యాకు వెళ్లే సందర్భంలో ఢిల్లీలో ఉన్న సురవరం సుధాకర్ రెడ్డి తో రెండు నెలలు కలిసి ఉండే సమయం దొరికిందన్నారు. అతనితో గల అనుబంధాలను ఆయన పంచుకున్నారు. సిపిఐ ప్రధాన కార్యదర్శిగా మూడు దఫాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన ఎంపీగా పనిచేసిన సమయంలో పేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు. సిపిఐ, సిపిఎం రెండు పార్టీలు ఒకటవ్వాలని ఐక్య పోరాటాలు ఐక్య ఉద్యమాలతో ఇది సాధ్యమని జీవిత చరమాంకం వరకు ఆయన సలహాలు సూచనలు ఇచ్చే వారన్నారు. పార్లమెంటులో కమ్యూనిస్టులు ప్రాధాన్యత పెరగాలని కోరుకునే వ్యక్తుల్లో ఆయన మొదటి వాడని అన్నారు . తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సురవరం పాత్ర మరువలేమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని కార్యకర్త స్థాయి వరకు తీసుకెళ్లిన మహనీయుడని కొనియాడారు. ఎస్టీయు లీడర్ అజయ్ మాట్లాడుతూ 15 ఏళ్ల వయసులోనే విద్యార్థి పోరాటాలకు ఆకర్షితులైన సురవరం సుధాకర్ రెడ్డి భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపారని పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత సాధించాడన్నారు. కార్యకర్తగా ఎదిగి జాతీయ నాయకత్వాన్ని తీసుకొని కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఐ నాయకులు మరియు అడ్వకేట్ మాలపాటీ వేణుగోపాల, రూరల్ మండల సిపిఐ నాయకులు చియ్యేడు క్రిష్ణా లు మాట్లాడారు. కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కల్లప్ప, మధ్య తరగతి విభాగం కో–కన్వీనర్ తెంపెను నాగేష్, రైతు సంఘం నాయకులు చిట్ర నరేంద్ర, పాతవూరు హమాలీ నాయకులు పాల్గొన్నారు.

ఐక్య వామపక్ష పోరాటాలను సమర్థవంతంగా నడిపించిన మహా యోధుడు

జిల్లా సీపీఐ కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : సీపీఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి శుక్రవారం రాత్రి మృతి వార్త సీపీఐ జిల్లా సమితిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అనంతపురం సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డిలు పేర్కొన్నారు. సురవరం సారథ్యంలో ఐక్య వామపక్ష పార్టీలు ప్రజాపక్షాన పోరాటము చేయడం జరిగిందని సురవరం పోరాట పటిమ యువత ఆకర్షణకు గురైందని విద్యార్థి, యువకుల పంథాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. సురవరం జీవిత కాలం పోరాట యోధులుగా నిలిచారు. సురవరం సుధాకరరెడ్డి అనంతపురం జిల్లా కౌకుట్ల భూ పోరాటానికి తన వంతు కృషి మరవలేనిదని అదేవిధంగా అనంతపురం జిల్లాలో కరవు ఏర్పడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ఆత్మహత్యలు నివారించడానికి ఉద్యమాలు రాష్ట్ర సీపీఐ వంతుగా ఆత్మహత్యలు చేసుకొన్న కుటుంబాలకు నగదు సహాయం అందించాలని జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి గుర్తు చేశారు.

ఎర్రజెండా వేసుకొని మోస్తూ నింగి గెలిసిన ఎర్ర సూర్యుడు సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. రాయదుర్గం పట్టణంలో శనివారం సీపీఐ కార్యాలయంలో ఎం.నాగార్జున అశ్రు నివాళు లు తెలిపారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సిపిఐ సీనియర్ నేత అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. మెహబూబ్ నగర్ జిల్లా కొండ రావుపల్లి గ్రామంలో 1942. మార్చి 25 లో జన్మించిన ఆయన తనతుది శ్వాస వరకు కమ్యూనిస్టు భావాలతో ఆయన జీవనాన్ని కొనసాగించి నిన్నటి రోజు రాత్రి 10 గంటల సమయంలో శ్వాస కోచ సమస్యతో మృతి చెందడం జరిగిందన్నారు. ఎల్.ఎల్.బి పట్టా పొంది నల్గొండ నియోజకవర్గంలో నుంచి 1998.2004లో జరిగిన ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం లోక్‌సభకు ఎన్నికయ్యారు 2012 నుంచి 2019 వరకు ఆయన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగుతూ 1998, 2004 లోకసభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ స్థానం నుండి ఎన్నికై ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు కొనసాగరన్నారు కార్యక్రమంలో ఎం.నాగార్జున, తిప్పేస్వామి నరసింహులు దుర్గన్న వ్యకాసం తేజ. పీరా సాబ్ మారన్న. నాగరాజు. తిప్పేస్వామి. మల్లికార్జున, మధు బబ్లు పాల్గొన్నారు.

ఎర్రజెండా ముద్దుబిడ్డకు అశ్రు నివాళులు

విశాలాంధ్ర–రాయదుర్గం : విద్యార్థి యువజన కార్మిక కర్షక ఉద్యమ నిర్మాత చివరి శ్వాస వరకు ఉద్యమం ఊపిరిగా సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి, సిపిఐ నాయకులు రసూల్ రామయ్య రంగస్వామి వెంకటస్వామి పుట్లూరు నరసింహులు సుబ్బారావు మాబూ రఫీ షేక్షావలి రమేష్ చైతన్య శివ తదితరులు పాల్గొన్నారు.

అస్తమించిన ఎర్రజెండా ముద్దుబిడ్డ

విశాలాంధ్ర–యాడికి : ఎర్ర జెండా ముద్దుబిడ్డ, సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి హైదరాబాదులో శుక్రవారం రాత్రి చికిత్స పొందుతూ అస్తమించారు. యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో శనివారం యాడికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎర్రజెండా ముద్దుబిడ్డ విద్యార్థి, యువజన, నిరుపేద, బడుగు బలహీన వర్గాల, కర్షక ఉద్యమ నిర్మాత, అలుపెరుగని పోరాట నాయకులు ఆయన 1998, 2004లో పార్లమెంటు సభ్యులుగా అనేక పార్లమెంటు కమిటీలలో సభ్యులుగా ఉన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సీపీఐ మండల

సురవరం మృతి పట్ల ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం : సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పట్ల కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, నరసింహులు సంతాపం తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా కింద న్యాయం జరిగేలా జాతీయ స్థాయిలో కృషి సల్పిన మహనీయుడని కొనియాడారు. ఎంపీగా పార్లమెంటులో తన కర్తవ్యాన్ని పాటించారని గుర్తు చేశారు. మండల కార్యదర్శులు గోపాల్, నాగరాజు నాయక్, ఆంజనే యులు, తిమ్మరాయుడు, తిరుపాల్, మహదేవ్ ఘనంగా నివాళి అర్పించారు స్థానిక వినియోగదారుల ఫోరం నాయ కులు కిషోర్ టిడిపి ఎస్సీ సెల్ ఓబుల్ రాజు సంతాపం ప్రకటించారు.

ప్రజాపక్షపాతి సురవరం

విశాలాంధ్ర–(పెద్దవడుగూరు) యాడికి: సీపీఐ అగ్రనేత మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి శనివారం పెద్దవడుగూరు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పెద్దవడుగూరు లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పెద్దవడుగూరు సీపీఐ సమితి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక ఉద్యమాలు పోరాటాలలో ప్రజా పక్షాన సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారన్నారు సురవరం సుధాకర్ రెడ్డి 1998,2004 పార్లమెంటు సభ్యులుగా పార్లమెంటు అనేక కమిటీలలో సభ్యులుగా ఉన్నారు. ఆయన మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి రంగనాయకులు, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు హుస్సేన్ పీరా, రంగస్వామి, సుధాకర్ గౌడ్, కిరణ్ గౌడ్, నాగేంద్ర రామయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఒంగోలులో అరుణ పతాకాలతో అనంత కార్యకర్తలు

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : సీపీఐ వందేళ్ల చరిత్ర కలిగిన వైనాన్ని చాటి చెబుతూ అనంతపురం జిల్లా నుండి ఒంగోలు నగరంలో జరిగే సీపీఐ 28వ మహాసభలో కార్య కర్తలు భారీ ర్యాలీకి రెడ్‌షర్ట్ వాలంటీర్లు భాగంలో నడిచారు. ర్యాలీకి ముందు భాగంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్,జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డి, జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు,కార్యవర్గ సభ్యులు ఎండి సంజీవులు, పి.రామకృష్ణ, శ్రీరాములు, గోపాల్, తలారి నారాయణస్వామి, పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, రమ ణయ్య, సంతోష్‌కుమార్, మల్లికార్జున, గోవిందు, వీరభద్ర స్వామి, కుళ్లాయి స్వామి, చిన్నప్ప యాదవ్, పార్వతి ప్రసాద్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కే.కోటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన సీపీఐ బృందం

విశాలాంధ్ర–గుంతకల్లు : సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, వీరభద్ర స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు జిల్లా కేంద్రంలో ఈనెల 23 నుంచి 25 వరకు ఘనంగా జరిగి ఉన్నాయని వెల్లడించారు. దున్నేవానికి భూమి హక్కులు పేదలకు సమాన హక్కులు కల్పించాలని భూముల పేదలకు పంచాలని మిలిటెంట్ ఉద్యమాలు చేసేది సిపిఐ ఎర్రజెండ్ అని అన్నారు. అనేకమంది ఉద్యమాలు పోరుబాటలో అమరులయ్యారు వారి త్యాగాలను కరువు జిల్లా అంశాల పైన జిల్లా అంశాల పైన జిల్లా నీటి ప్రాజెక్టులు నిధులు సాధనకు జిల్లాలోని చెరువులో నీటి సాధనకు పంటల మద్దతు ధర పంటల భీమా పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలను అనేకమైన అంశాలపై ఈ మహాసభ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, ఎస్.గోపీనాథ్, సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం

జేసీ శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర–అనంతపురం: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వారి జీవితం ఆదర్శనీయమని సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి జెసి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం అని, సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా పేరుగడించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మాలోల, అనంతపురం ఆర్‌డిఓ కేశవ నాయుడు, డీఎస్పీ శ్రీనివాసరావు, అశ్రఫ్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు, జిల్లా సమాచార పౌర సంబం ధాల అధికారి బాలకొండయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, పాల్గొన్నారు.

పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించండి

విశాలాంధ్ర–అనంతపురం: ఈ నెల 27 నుండి 31 వరకు నిర్వహిస్తున్న గణేష్ చతుర్థి ఉత్సవాలను సంబంధిత శాఖలు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని, ప్రజలందరూ పర్యావరణహిత విగ్రహాలను వినియోగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు అనంతపురము జిల్లా గణేశ ఉత్సవ సమితి సంబంధిత అధికారులతో జెసి గణేశ చతుర్థి ఉత్సవ నిర్వహణ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వినాయక చతుర్థి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు సంబంధిత పర్మిషన్లు పోలీసు, ఫైర్ మున్సిపల్/ పంచాయతీ విభాగాలతో తీసుకోవా లని, మండపాలలో సీపీ కెమెరాలు ఏర్పాటుచేసు కోవాలని, భక్తి భావన పెంపొందేలా అక్కడ భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాలన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించా లని, పూజకు వినియోగించాలని సూచిస్తూ పర్యా వరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికరమైన రంగుల వినియోగంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సంబంధిత మునిసిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు.

ప్రాథమిక కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలి..

డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈ.బి .దేవి

విశాలాంధ్ర–అనంతపురం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈబీ దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడంతో పాటు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ వారు నివసించే ప్రాంతంలో వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలియపరిచారు. స్వచ్ఛ ఆంధ్రలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, మలేరియా అధికారి ఓబులు, డా.నరేంద్రరెడ్డి, హెచ్‌ఈఈఓ నాగరాజు, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, పియంఓ నాగన్న, బలరాంరెడ్డి, ఎన్‌హెచ్‌ఎం కిషోర్, సురేష్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బేయర్ కామాలస్‌తో పురుగుల నుంచి పంటలకు రక్షణ

విశాలాంధ్ర–అనంతపురం : వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన అంతర్జాతీయ సంస్థ బేయర్ భారతీయ ఉద్యానవన రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వినూత్నమైన క్రిమిసంహారక మందు కామలస్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ ఆకు/ కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా నిర్వహించటంలో కామలస్ తోడ్పడుతుందన్నారు. ఇది ఉద్యానవన పంటల సాగులో అవసరమైన తోడ్పాటును అందిస్తుందని,

దేశంలోని కీలకమైన రాష్ట్రాలలోని ఖరీదైన కూరగాయల మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని రూపొం దించిన కామలస్ ఆగస్టు 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటకలలో అందుబాటులో ఉంటుం దన్నారు. భారతీయ కూరగాయల రైతులు, ముఖ్యంగా చిన్న కారు రైతులు, ఆకు/ కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాల ముట్టడి నుండి అధిక ఒత్తిడిని ఎదుర్కొం టుంటారని, దీనికి తరచుగా పంటపై స్ప్రే చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇది, ఇప్పటికే ఉన్న ఉత్పత్తుల తగ్గుతున్న ప్రభావంతో కలిపి, ప్రత్యేక అవసరాల అంతరానికి దారితీస్తుందన్నారు. బేయర్

కామలస్ ఈ అంతరాన్ని ఒక వినూత్న ద్వంద్వ తరహా చర్యతో పరిష్కరిస్తుంది, ఇది కీటకాలు త్వరగా తినకుండా ఆపుతుందన్నారు. మొక్కను లోపల నుండి, వేర్లు మరియు ఆకుల ద్వారా రక్షిస్తుంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది, పదే పదే స్ప్రేల అవసరాన్ని తగ్గిస్తుంది రైతులకు సమయం, ఇతర ఖర్చులు, శ్రమను ఆదా చేస్తుంది. కూరగాయల పెంపకందారులు, ముఖ్యంగా టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ మరియు బెండకాయ పంటలను పండించే వారు, పంట ప్రారంభ దశలలో ఉపయోగించినప్పుడు కామలస్‌ను శక్తివంతమైన పరిష్కారంగా కనుగొంటున్నారన్నారు. భారతదేశ పోషక భద్రతా అవసరాలను తీర్చడంలో కూరగాయల పంటలు అత్యంత కీలకంగా ఉన్నాయని, ప్రపంచ ఎగుమతి ఆర్థిక వ్యవస్థలో దేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.

కూరగాయల వినియోగం పెరుగుతున్న కొద్దీ, పంట ఉత్పాదకత, నాణ్యతను నిర్ధారించడం మరింత కీలకం అవుతుందన్నారు. కామలస్‌తో, టాము తదుపరి తరం పురుగుమందును తీసుకువచ్చాము, ఇది కీటకాల నిర్వహణను బలోపేతం చేయడమే కాకుండా భారతదేశం, ప్రపంచానికి స్థిరంగా, అధిక నాణ్యత గల కూరగాయల వాల్యూ చైన్ నిర్మించడంలో కూడా దోహదపడుతుంది.." అని అన్నారు.

సురవరం మరణం ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర–ఉరవకొండ: సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు అని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి సురవరం విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తర్వాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు కూడా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని సిపిఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి ఉరవకొండ నియోజక వర్గం కార్యదర్శి మల్లికార్జున, పార్టీ నాయకులు చెన్నారాయుడు, సుల్తాన్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, డిసిసి అధ్యక్షులు వై, మధుసూదన్ రెడ్డి, వైసీపీ పార్టీ జిల్లా నాయకులు రాకెట్ల అశోక్ కుమార్, సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి మధుసూదన్ నాయుడు తదితరులు సంతాపని తెలియజేశారు.

వికలాంగుల పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించాలి

విశాలాంధ్ర–కణేకల్లు: జిల్లాలో వివిధ కారణాలను సాకుగా చూపించి సుమారు 2 వేల మంది వికలాంగుల పెన్షన్లను జిల్లాలో రద్దు చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, కనేకల్ మండల కార్యదర్శి కోరి నాగరాజు పత్రికా ప్రకటన ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఆర్భాటంగా హామీల వర్షం కురిపించిన కూటమి నేతలు ఇప్పుడు పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను కుదించేందుకు కుట్రలు చేస్తున్నారని ఇది అత్యంత దుర్మార్గమైన చర్యని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన వికలాంగుల పెన్షన్లను రద్దు చేసే ఆలోచన మానుకోకపోతే పెద్ద ఎత్తున లబ్ధిదారులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

కాసులిస్తే వికలత్వం.. డోస్ పెంచేస్తాం..!

విశాలాంధ్ర–శింగనమల: దివ్యాంగులు, అనారోగ్య పింఛన్లు పొందుతున్న అనర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన తనిఖీల్లో కొంతమంది క్షేత్రస్థాయి సిబ్బంది నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. పకడ్బందీగా చేపట్టాలని నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసినా వైద్యులు బేఖాతరు చేస్తున్నారు. అనర్హులను గుర్తించేందుకు 8 నెలలుగా తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో అనర్హులుగా గుర్తించిన వారి నుంచి రూ.50 వేల వరకు తీసుకొని తప్పుడు సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. కొన్ని చోట్ల సిబ్బంది నేరుగా అనర్హులకు ఫోన్లు చేసి బేరాలు పెడుతుండగా మరికొన్ని చోట్ల దళారులు చక్రం తిప్పుతున్నారు. దళారుల ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. మరో రెండు నెలలపాటు సాగే తనిఖీల్లో ప్రభుత్వం ఈ ధోరణికి అడ్డుకట్ట వేయకుంటే మళ్లీ అనర్హులు పెద్ద సంఖ్యలో పింఛన్లు పొందే అవకాశముంది. నోటీసులు తీసుకున్న వారి నుంచీ వసూళ్లే అనర్హులుగా తేలి నోటీసులు అందిన వారినీ వదలకుండా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుని జేబులు నింపుకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ఇలాంటి వైద్యులను తక్షణమే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని అనర్హులను తప్పించాల్సి ఉంది.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర–నార్పల : మండలంలోని బొందల వాడలో ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రాజమ్మ (45) గురువారం నుంచి కనబడకుండా పోయింది. శనివారం గ్రామ శివారులో వేపచెట్టుకు ఉరివేసుకునిఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి మృతదేహాన్ని తరలించారు.

25న సాఫ్ట్ బాల్ సీనియర్ మహిళా జట్టు ఎంపిక..

విశాలాంధ్ర–అనంతపురం: అనంతపురంలోని ఆర్డీటీ స్టేడియంలో ఈనెల 25వ తేదీన సాఫ్ట్ బాల్ సీనియర్ మహిళా జట్టును ఎంపిక చేయనున్నట్లు అనంతపురం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాయత్రి, సీఎస్ గంగమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ప్రతిభ కనబరచిన వారు గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో ఆగస్టు 30, 31 తేదీల్లో జరగనున్న ఏపీ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా సాఫ్టుబాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

వానలు రావాలి.. పంటలు పండాలి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : మండలంలోని దర్గా పొన్నూరు గ్రామానికి చెందిన 'రైతులు భక్తిమార్గం పట్టారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండించుకొని రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రతి సంవత్సరం గ్రామం నుండి భజన చేసుకుంటూ గంగి నీరు తీసుకు రావడం తెలిసిందే. శుక్రవారం దర్గా పొన్నూరు గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి భజన చేసుకుంటూ గోవిందవాడ గ్రామం నుండి సంగమేశ్వర ఆలయం వద్దకు వెళ్లి రాత్రంతా అక్కడ భజనలు చేసి తెల్లవారుజామున వేదవతి హగరీలో గంగినీరు తీసుకొని భజన చేసుకుంటూ శివాలయానికి చేరుకుని స్వామివారికి గంగా జలాభిషేకం, ప్రత్యేక పూజలు రైతులకు పంటలు బాగా పండి సుభిక్షంగా ఉండాలని దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర–శింగనమల: ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల పై తమ తోటి వారికి అవగాహన కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు కు సంబంధించి ప్రతి ఒక్కరూ పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా సంకల్పానికి కట్టుబడి ఉండాలని, తోటి వారికి కూడా వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కోరారు. వైద్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : మండలంలోని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు బళ్లారిలోని మహదేవతాత గుడిలో నాయకులు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఇలాంటి మరెన్నో పదవులు దేవుడు మీకు ఆశీర్వాదించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోయ వన్నూరు స్వామి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి రాళ్ల తిమ్మారెడ్డి ఓబులాపురం ధర్మేంద్ర గౌడ సర్పంచ్ మల్లికార్జున గొల్ల సురేష్ జాజరకల్లు వెంకటేష్ రెడ్డి కళ్లెం సురేష్ నాగరాజ్ వసగుద్దం మంజు నిసార్ కాశీం పేర తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి మోటార్ వితరణ

విశాలాంధ్ర–యాడికి: మండల పరిధిలోని వేములపాడు సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు నాగ మునిరెడ్డి రూ.15వేల విద్యుత్ మోటర్‌ను తహసిల్దార్ కార్యాలయంలో శనివారం తహసిల్దార్ ప్రతాపరెడ్డికి అందజేశారు. కొంతకాలంగా విద్యుత్ మోటార్ మరమ్మతులకు గురై ఇబ్బందులు పడేవారన్న విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు, సింగిల్ విండో అధ్యక్షులు నాగ ముని రెడ్డి తన వంతు సహకారంగా సహాయానికి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిష్టప్ప, వీఆర్వో దామోదర్ నాయుడు, తెలుగు యువత నాయకుడు కోదూరు నీలకంఠారెడ్డి. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, ఆగస్టు 2025

వీధి కుక్కల సమస్యలపై సమగ్ర చర్యలు

మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: వీధి కుక్కల సమస్యలపై సమగ్ర చర్యలు చేపకుతున్నామని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కుక్కల చర్యలైజేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే వీధి కుక్కల సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటానికి ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం పశు వైద్యులు సిబ్బంది చేత వ్యాక్సినేషన్ పద్ధతులపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఇకనుంచి పట్టణంలో వీధి కుక్కల సమస్య లేకుండా చేస్తామని తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్, సచివాలయ సిబ్బంది, బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, తాడిమర్రి మండలాధ్యక్షుడు రామ్మోహన, బిజెపి జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శక్తి పథకం మహిళలకు ఒక వరం లాంటిదని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాలలో పర్యటించి చిత బస్సులోని మహిళా ప్రయాణికులను పలకరించారు. అనంతరం ప్రజలతో మమేకమై ఓ చోట స్వయంగా టీ తాగి సామాన్యుడిగా ఉంటూ అందర్నీ ఆశ్చర్యపరిచారు. తదుపరి అక్కడే ఉన్న కళాశాల విద్యార్థులతో మమేకమయ్యారు. ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత శానిటేషన్ పనులను మరింత శుభ్రంగా ఉండేటట్లు చూడాలని డిపో మేనేజర్‌కు సూచించారు

సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి అత్యంత బాధాకరం



విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి : సీపీఐ అగ్ర నాయకులు మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరమని పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. విద్యార్థి నాయకుడి నుంచి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యునిగా సురవరం సుధాకరరెడ్డి ప్రజల కోసం అహర్నిశలు పనిచేశారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణాత్మక అభివృద్ధికి ఆయన సేవలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఆయన జీవితామంతా ప్రజా ఉద్యమానికే పాటుపడ్డారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.

పలువురు ఘన నివాళులు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కాలనీలో శనివారం సీపీఐ పార్టీ కురు వృద్ధుడు రాజనీతి శాస్త్రజ్ఞుడు కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని తెలిసి పార్టీ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృత్వంలో కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటాన్ని ఉంచి ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తూ ఆయన కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆయన మృతి చెందడం బాధాకరమని పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కామ్రేడ్స్ సుధాకర్ రెడ్డి అమరహై అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కళాశాలకు కంప్యూటర్ వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు, పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, కరెస్పాండెంట్ బీరే వంశీకృష్ణ, వారి కుటుంబ సభ్యులు కలసి కళాశాలకు కంప్యూటరును బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల తరఫున ఈ కంప్యూటరు అందజేశామని తెలిపారు. కళాశాల ఉత్తీర్ణత శాతంలో ఎంతో అభివృద్ధి చెందిందని, ఎంతోమంది విద్యార్థినులకు చక్కటి విద్యను బోధించిన ఈ కళాశాల మంచి గుర్తింపు పొందిందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వనిత, కళాశాల కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, అధ్యాపకులు దాతకు కృతజ్ఞతలను తెలియజేశారు.

ప్రకాశం పంతులు స్ఫూర్తిప్రదాత

విశాలాంధ్ర-ధర్మవరం: టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తిదాయకమని చక్కటి ఆదర్శప్రాయుడని కరెస్పాండెంట్, హెడ్మాస్టర్ సీవి. శేషు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శివానగర్లో బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి సి వి శేషు.. మాట్లాడుతూ ప్రకాశం పంతులు సమాజం కోసం అంకితభావంతో పనిచేశారని, ఆయన భారతదేశానికి చెందిన న్యాయవాది అని, వలసవాద వ్యతిరేక జాతీయవాది, రాజకీయ నాయకులు, సంఘసంస్కర్త అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా విశేష సేవలందించారన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ, చదువుకొని, ముఖ్యమంత్రి కావడం వారి కృషికి తార్కాణం అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో శ్రీ సాయి కళాశాల జయకేతనం

విశాలాంధ్ర-ధర్మవరం: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ ఎస్ ఎఫ్ స్టూడెంట్స్ యూనియన్ వారు నిర్వహించిన క్రీడల పోటీలలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ ఫణికుమార్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ కబాడీలో రన్నర్స్‌గా, వాలీబాల్‌లో విన్నర్స్‌గా గెలుపొందడం అభినందనీయమని అధ్యాపకులు, ఏవో శ్రీనివాసులు పేర్కొన్నారు.

పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గ్రంథాలయంలో పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, సభ్యత్వాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్లాలని గ్రంథాలయ కార్యదర్శి రమా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్లో గల ప్రధాన గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠకులకు కావలసిన పుస్తకాలను గుర్తించి, దాతల ద్వారా సహకారాలను తీసుకోవాలని తెలిపారు. గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-ధర్మవరం : పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రను మరింత విస్తృతం చేయాలని ఆర్డీవో మహేష్, ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని దర్శనమల గ్రామ సచివాలయము నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సచివాలయ ఆవరణంలో మొక్కలను నాటారు. తదుపరి సిబ్బంది చేత మానవహారం చేయించి ప్రతిజ్ఞను చేయించారు. తదుపరి ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులదేనన్నారు. కార్యక్రమంలో డిడిఓ, డిప్యూటీ ఎంపీడీవో, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంచి విద్యను ఉపాధ్యాయులు బోధించాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. శనివారం దర్శనమలలోని జడ్పీ హైస్కూల్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి ఉపాధ్యాయుడు పాత్రగా విద్యార్థులకు బోధన చేశారు. అనంతరం వసతి సౌకర్యాలు, భోజన వసతి, విద్య గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల నడుమ సామూహికంగా భోజనం చేశారు. మంచి నాణ్యత గల భోజనాన్ని విద్యార్థులకు అందించాలని హెడ్మాస్టర్లకు సూచించారు. హెడ్మాస్టర్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 21వ తేదీన ఎల్సీ సర్కిల్ బ్రిడ్జి వద్ద ఉన్న హత్య కేసును వన్ టౌన్ పోలీసులు ఛేదించారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి హేమంత్ కుమార్ విలేకరులతో కేసు వివరాలు వెల్లడించారు. పాలెం ధనుంజయ, బాల్యం శివయ్య ఇద్దరూ స్నేహితులు. మద్యం సేవిస్తూ ఉండే వారు. శివయ్య భార్య పైన లైంగిక వాంఛ పెంచుకొని రెండుసార్లు ఆమెతో చెడుగా ప్రవర్తించాడని, ఈ విషయం తెలుసుకున్న నిందితుడికి తెలిసి మృతుని దండించి నీకు నా భార్య వదిన అవుతుంది అని చెప్పినా కూడా మార్పు రాలేదని హెచ్చరించాడు. ధనుంజయ మద్యం సేవించినప్పుడు శివయ్య పథకం ప్రకారం ఎల్సీ సర్కిల్ వద్ద సిమెంట్ ఇటుకలతో, రాయితో ముఖం మీద చాతి మీద గట్టిగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం పర్యారయ్యాడు. సీఐ నాగేంద్రప్రసాద్ ఎస్సై కేతన్న సిబ్బంది అప్ప స్వామి, శివశంకర్, రాజన్న, షాకీర్, బయన్న, సుధీర్ కుమార్ , రాజప్ప సహాయముతో అరెస్టు చేశారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్ .. పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను టూ టౌన్ పోలీసులు ఛేదించారు. డిఎస్పి హేమంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ పాల్తూరి రామకృష్ణ, భగవంతుపు రామాంజనప్ప ఎల్ ట్రీ దగ్గర గల కేతిరెడ్డి కాలనీలో ఉంటున్నారని వీరి నివాసం తమిళనాడు జిల్లా వేలూరు, కర్ణాటకకు రాష్ట్రం పావుగడ తాలూకా అచ్చంపల్లి గ్రామానికి చెందిన వారిని తెలిపారు. ధర్మవరం పట్టణంలో దొంగతనం అలవాటుగా మారిందని తెలిపారు. వీరి వద్ద 9 లక్షలు విలువగల బంగారు మంగళ సూత్రాలు, గొలుసులు, ఉంగరాలు, జంఖీలు, చెవి కొమ్మలు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరిద్దరూ కోయంబత్తూరు అనంతపురం జిల్లాలో శిక్ష అనుభవించారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షులు గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అభివృద్ధి, సమస్యలపై చర్చించి శాఖల వారిగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులతో ఎంపీపీ పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో సమస్యలకు పరిష్కారం చూపుతామని ఆదినారాయణ యాదవ్ తెలియజేశారు. అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు కార్యక్రమంలో ఎంపీడీవో నసీమ, తాసిల్దార్ నారాయణస్వామి,వైస్ ఎంపీపీ వెంకట్ రెడ్డి,కో ఆప్షన్ నెంబర్ బాలముని, జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

రద్దయిన పెన్షన్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ : దివ్యాంగులకు రద్దయిన పింఛన్‌ను పునరుద్ధరించాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది హైకోర్టు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆనంద కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అర్హతలేని వారు ఎక్కువమంది వికలాంగుల పెన్షన్ పొందు తున్నారని భావించి లక్ష మందిని తొలగించారని, 100 శాతం అర్హత ఉన్న వారిని కూడా అన్యాయం చేశారని.. మరోసారి ఆలోచించి దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, రామాంజినే యులు ఈశ్వర్. కొల్లప్ప, మారుతి, కౌన్సిలర్ శేషాద్రి, హనుమంతప్ప, మల్లి, శేఖర్ పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-రొళ్ల : ప్రభుత్వ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయాలని తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేది వరుకు అందరికీ రేషన్ బియ్యం పంపిణీ చేయలన్నారు. తక్కువ తూకంతో పేదల కడుపుకొడితే నిబంధనల మేరకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. లబ్ధిదారుకు ముందుగానే సమాచారం ఇచ్చి రేషన్ అందేలా చూడాలన్నారు.ప్రతి రేషన్ షాప్ ముందు క్యూ ఆర్ కోడ్ ఉన్న బోర్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు అదేవిదంగా 65 ఏళ్ళ పైబడిన వృద్ధులకు ఈ నెల 26వ తేది నుండి 30వ తేది లోపల ఇంటి వద్దకే రేషన్ బియ్యం సరఫరా చేయాలన్నారు అలాగే గ్యాస్ సిలిండర్లను గోదాము నుంచి 5 కిలోమీటర్ల లోపల ఉంటే ఎలాంటి రుసుము వసూలు చేయరాదన్నారు. డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి డీలర్లు సంఘం మండల అధ్యక్షులు దొడ్డేరి ఉమేష్, పిల్లిగుండ్ల నరసప్ప, నారాయణప్ప పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-పెనుకొండ : పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. ఇక్కడ బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులో 60 సీట్లు ఉండగా మిగిలిన కోర్సుల్లో ఒక్కొక్క దానిలో 40 ఉన్నాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తారు. బి.ఎ. హానర్స్ (హిస్టరీ) బి.కాం. హానర్స్ (కంప్యూటర్ అప్లికేషన్స్), బి.కాం. హానర్స్ (అకౌంటింగ్), బి.ఎస్సీ. హానర్స్ (కెమిస్ట్రీ), బి.ఎస్సీ. హానర్స్ (కంప్యూటర్ సైన్స్), బి.ఎస్సీ. హానర్స్ (జువాలజీ) కోర్సులు ఉన్నాయి. విశాలమైన క్రీడా మైదానం, వ్యాయామశాల, గ్రంథాలయం, కంప్యూటర్ ప్రయోగశాలలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు సౌకర్యాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్: 9908884806లో సంప్రదించవచ్చును.

పంట నమోదు పకడ్బందీగా చేపట్టండి

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తో కలిసి తహశీల్దార్ శ్రీధర్ వీఆర్వోలు వీఆర్ఏలు వ్యవసాయ శాఖ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. పంట నమోదు ప్రక్రియ పకడ్బందీగా వేగవంతంగా చేయాలని, ఎలాంటి లోటు పాట్లు అవకతవకలు జరగరాదని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

జిల్లాను స్వచ్ఛతకు మారుపేరుగా తీర్చిదిద్దుదాం.. కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లాను స్వచ్ఛతకు మారుపేరుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక సత్తెమ్మ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి, హనుమాన్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం మీదుగా చిత్రావతి రోడ్డు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. తమ వంతు కృషిగా శ్రమదానం చేసి పరిశుభ్ర జిల్లాతో పాటు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని సూచిం చారు. వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై చుట్టుపక్కల ఉన్న వారికి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించా లన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాలు, పట్టణాలలోని కాలువలు, డ్రైనేజీలు, పాఠశాలలు, ఆఫీసులు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని గుర్తు చేశారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డా. సుబదాసు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రెడ్డి బాలాజీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, తాసిల్దారు కళ్యాణ చక్రవర్తి సానిటరీ ఇన్‌స్పెక్టర్ శివయ్య, ఏఈలు స్వాతి, ప్రేమ్, టీడీపీ నాయకుడు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం : ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎస్పీ రత్న కొనియాడారు. శనివారం ఆంధ్రకేసరి కీ.శే.లు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధునిగా, న్యాయ వాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా రాణించిన విశేష ప్రతిభాశాలి టంగుటూరి అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురు నిలిచి తన గుండెలు చూపిన ధీరుడు అన్నారు. అప్పటి నుండి ప్రజలంతా ఆయన్ని 'ఆంధ్ర కేశరి'గా కీర్తిస్తున్నారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ప్రకాశం పంతులు ఎంతో కష్టపడి వారాల అబ్బాయిగా ఉన్నత చదువులు చదివి స్వశక్తితో ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ప్రకాశం పంతులుకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సుజాత, పుట్టపర్తి డీఎస్పి విజయ్‌కుమార్, ఏఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు, వలి, మహేష్, రవికుమార్, సూపరింటెండెంట్ సరస్వతి, సీసీ చిరంజీవి, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బెస్ట్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి సదస్సు..

విశాలాంధ్ర, గోరంట్ల .. మండలంలోని కమ్మల వాండ్ల పల్లి వద్ద గల బెస్ట్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి నేషనల్ కాన్ఫరెన్స్ రెండవ రోజు శనివారం పద్మశ్రీ అవార్డు గ్రహీత సి.వి. రాజు అధ్యక్షతన నిర్వహించారు, అలాగే ఆయన "పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు కూరగాయల రంగులతో" అనే అంశంపై స్ఫూర్తిని నింపే విధంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు, బొమ్మల తయారీ ద్వారా యువత ఉపాధి పరిధిని ఆయన హైలైట్ చేశారు, పర్యావరణ అనుకూల రంగులతో తయారు చేసిన ప్రత్యేకమైన ఆవు పేడతో తయారు చేసిన గణేశ విగ్రహాన్ని ప్రదర్శించారు

ప్రముఖ శాస్త్రవేత్తలు సాంకేతిక సెషన్లలో విలువైన అంతర్దృష్టులను అందించారు, ఐ సి ఏ ఆర్ డైరెక్టరేట్ ఆఫ్ కాష్యూ రీసెర్చ్ నుండి డాక్టర్ మంగేష్ మరియు డాక్టర్ వీణ "జీడిపప్పు అభివృద్ధిని వేగవంతం చేసే మార్గాలు, స్థిరమైన ఆహార వ్యవస్థలను పెంచడం, స్థిరమైన ఆహార వ్యవస్థలు, ఒక ఆరోగ్యం, డిజిటల్ ఆవిష్కరణలు" అనే అంశంపై విస్తృతమైన పరిశోధనలను అందించారు, మరియు భారతదేశ రైతులను శక్తివంతం చేయడానికి జీడిపప్పు ఆపిల్ వినియోగం కోసం ప్రస్తుత భవిష్యత్తు వ్యూహాలను వివరించారు, డాక్టర్ వంకడోత్ ఉమాకాంత్ నాయక్ "పర్యావరణ అనుకూల పురుగుమందుల నిర్మాణ-ఆధారిత ఆవిష్కరణ, స్థిరమైన వ్యవసాయం కోసం ఒక గణన వ్యూహం" అనే అంశంపై ఆలోచింపజేసే ఉపన్యాసం ఇచ్చారు.

తెలంగాణలోని వరంగల్‌లోని ఎస్ ఆర్ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ జి. భార్గవి, "తదుపరి తరం వ్యవసాయం: సుస్థిర భవిష్యత్తు కోసం ఖచ్చితత్వం, డిజిటల్ మరియు నానో టెక్నాలజీలు" అనే అంశంపై తన రచనలను ప్రదర్శించారు, షేర్-ఎ-కాశ్మీర్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ ఆఫ్ కాశ్మీర్, నాగాలాండ్ యూనివర్సిటీ, ఐ సిఏ ఆర్ కాంప్లెక్స్ (మిజోరాం, మేఘాలయ, మరియు అరుణాచల్ ప్రదేశ్), యూఏఎస్ బెంగళూరు శివమొగ్గ నుండి ప్రముఖ వక్తలు వ్యవసాయం అనువర్తిత శాస్త్రాల విభిన్న అంశాలను పరిశోధనలను ఆన్‌లైన్‌లో పంచుకున్నారు, ముఖ్య అతిథి పద్మశ్రీ సి.వి. రాజు అధ్యక్షత వహించిన వీడ్కోలు సెషన్‌తో రోజు ముగిసింది

స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-నంబులపూలకుంట : పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని మండలాన్ని "స్వచ్ఛ మండలం"గా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఎంపిడివో పార్థసారథి పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర మిషన్‌లో భాగంగా బస్టాండ్ కూడలిలో జడ్పీ హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ని వాడరాదని, ఆరు బయట చెత్త వేయరాదని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవన్నారు. మల మూత్రాదులు ఆరుబయట విసర్జించరాదని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు సమగ్ర చరిత్ర పుస్తకం అందజేత

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు సమగ్ర చరిత్ర పేరిట విడుదలైన పుస్తకాన్ని రచయిత అప్పన్న గారి వెంగన్న శనివారం తాసిల్దార్ బాల వీరాంజనేయులకు అందజేశారు. ఇటీవల ఈ పుస్తకాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు విడుదల చేశారు. కొత్తచెరువు పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 400 సంవత్సరాల క్రితం జరిగిన చరిత్ర గురించి పుస్తకంలో రచయిత ప్రస్తావించారు. రచయితను తహసీల్దార్ బాల వీరాంజనేయులు అభినం దించారు. అదేవిధంగా పుస్తకాలను ఏవో సతీష్‌బాబు తదితరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.వి. శివప్రసాద్, పి.ఎస్ వెంగప్ప, మండల సర్వేయర్ సురేష్, వీఆర్వో నజీర్ పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో ప్రథమ ర్యాంకు

విశాలాంధ్ర-కొత్తచెరువు : ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షలలో కొత్తచెరువుకు చెందిన మాధవి, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషులో ప్రథమ ర్యాంకు సాధించింది. మెరిట్ జాబితాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేశారు. ఇందులో ఆమె మొదటి ర్యాంకు సాధించింది. కేసాపురం గ్రామానికి చెందిన నరేష్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్లో జిల్లాలో 3వ ర్యాంకు సాధించారు. వీఆర్ఏ కిరణ్ మ్యాథమెటిక్స్‌లో జిల్లాలో 13వ ర్యాంకు సాధించారు. వీరిని పలువురు అభినందించారు.

వర్షాకాల పరిశుభ్రతపై అవగాహన..

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని కాపు చెన్నంపల్లి గ్రామంలో శనివారం కార్యదర్శి సావిత్రి ఆధ్వర్యంలో వర్షాకాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామస్తులను సమావేశపరచి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా గ్రామస్తులు మెలగాలని వర్షాలు పడుతున్న వేళ గృహాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు, అదేవిధంగా గ్రామంలో పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించారు. ర్యాలీ నిర్వహించి సమస్యలను గుర్తించారు, గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గుర్తించిన వాటిని త్వరలో పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.

దివ్యాంగుడిగా ఫేక్ వీడియో చేసిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-బుక్కపట్నం : వికలాంగుల పింఛన్ తొలగించారని శుక్రవారం సోషల్ మీడియాలో అసత్య వీడియోలు చేసిన నార్సింపల్లి గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన రమేష్ సోషల్ మీడియాలో తనకు చేయి విరిగిందని అసత్య ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వం వికలాంగుల పింఛన్ తొలగించిందని సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవడంతో శనివారం స్థానిక టిడిపి నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితుడిని ఎస్సై కృష్ణమూర్తి అదుపులోకి తీసున్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని తహసిల్దార్ కార్యాలయం, శాఖా గ్రంథాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాషం పంతులు జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రకాషం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహసిల్దార్ సౌజన్యలక్ష్మి, గ్రంథాలయాధికారి మల్లికార్జునలు మాట్లాడుతూ ప్రకాశంపంతులు జీవితాన్ని బావి తరాలు దిక్సూచిలా తీసుకుని వారి బాటలో నడవాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంను నిర్వహించారు. స్వర్ణాంధ..స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు.

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించండి

విశాలాంధ్ర-తనకల్లు: కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే పేద ప్రజల నడ్డి విరిసేలా పెన్షన్లను తొలగించడం దారుణమని వాటన్నిటినీ వెంటనే పునరుద్ధరించాలని వైసీపీ మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు కదిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మక్బుల అహ్మద్ ఆదేశాలతో స్థానిక సంజీవరెడ్డి మిషన్లో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి వికలాంగుల పట్ల ఒంటరి మహిళల పట్ల వృద్ధుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తొలగించిన పెన్షన్లతో అర్థమవుతుందని పేరొన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 300 నుండి 350 పెన్షన్లు తొలగించారని, అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని లేని పక్షంలో అందరితో కలిసి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి దేశాయి సంజీవరెడ్డి హరినాథ్ రెడ్డి లక్ష్మీ నారాయణ రెడ్డి ఇందుకూరి విశ్వనాథ్ రెడ్డి విశ్వనాథ్ రెడ్డి సూర్యనారాయణ నరేంద్ర ప్రకాష్ పూలశంకర తాహిర్ విశ్వనాథ్ రెడ్డి లక్ష్మిరెడ్డి రెడ్డప్పరెడ్డి నరసింహారెడ్డి సుధాకర్ కుమార్ పాల్గొన్నారు.

తహసీల్దార్, ఆర్ఐలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-అగళి : ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ సుబ్బారావుకు ఉత్తమ తహసీల్దార్‌గా, ఆర్ఐ చంద్రశేఖర్ రావుకు ఉత్తమ ఆర్ఐగా అవార్డు ప్రశంసా పత్రాలను పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్న విషయం తెల్సిందే. ఈ మేరకు అగళి మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర రావులకు దుశ్శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అలాగే వీఆర్వో నరసింహమూర్తి, వీఆర్ఏ మంజునాథ్, ఆఫీస్ సబార్డినేటర్ రాజు తదితర అవార్డు తీసుకున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది ప్రజలు, రైతులు, తదితరుల సమస్యలు పరిష్కారానికి తమవంతు బాధ్యతగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరచారని కొనియాడారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఉత్తమ సేవా పురస్కారం అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీలర్ కాంతరాజు, భోజరాజు, నిజలింగప్ప, హనుమంత రాయుడు, నరసింహరాజు, క్రిష్ణమూర్తి, నవీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 24, ఆగస్టు 2025

కన్నులకు ఆనందం కలిగించే ఈ చిత్రం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఒంగోలు పట్టణంలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలకు కుటుంబ సమేతంగా హాజరైన అమ్మ నాన్న మధ్యలో పుత్రుడు. ఈ దర్శనం ఎంత భాగ్యమో.. పుత్రుడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అనంతపురం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఈ.కుల్లాయిస్వామి (సిపిఐ ప్రతినిధి), అమ్మ జయలక్ష్మి సీపీఐ జిల్లా సమితి సభ్యులు, అనంతపురం సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాన్న ప్రసాద్ గౌడ్ మెలగడం సంతోషం. ఈ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆశిద్దాం...

ముగిచిన ఏడు శనివారాల వ్రతం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా 40 మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్‌లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు.

వర్షాకాలం ప్రకృతికి పునర్జీవనం అందించే రుతువు

విశాలాంధ్ర-ధర్మవరం: వర్షాకాలం ప్రకృతికి పునర్జీవనం అందించే రుతువు అవుతుందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాల పరిశుభ్రత ప్రాముఖ్యత కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్.యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కూడా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిట్టెమ్మ, అధ్యాపకులు గోపాల్ నాయక్, కిరణ్ కుమార్, త్రివేణి, షమీముల్లా, పావని, పుష్ప, ఆనంద్, సరస్వతీ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర వేడుకలు... పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెంట్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నీటి నుంచి, క్రిమి కీటకాల నుండి వచ్చేటువంటి అంటూ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత మీద వారు వైద్యులకు సిబ్బందికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో ఆరోగ్యం అక్కడ పదిలంగా ఉంటుందని తెలిపారు. దీంతోపాటు మన ప్రభుత్వ ఆసుపత్రికి కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్, ఏపీఎంఎస్ఐడిసి ఈ ఈ, ఏఈ, హెచ్ డి ఎస్ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-కదిరి టౌన్: విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని బ్లూమూన్ విద్యా సంస్థల అధినేత శివ శంకర పేర్కొన్నారు. శనివారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల వద్ద ఉన్న బ్లూ మూన్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు సందడి సందడిగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యాసంస్థల అధినేత ఎం.శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మనసుపెట్టి చదివితే సునాయాసంగా లక్ష్యాన్ని చేరుకోవచ్చ న్నారు. ఇంజనీర్లు, డాక్టర్లు వివిధ రంగాల్లో రాణించే విధంగా చేయడమే తమ విద్యాసంస్థల లక్ష్యమని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యతోపాటు క్రీడల పోటీలలో రాణించే విధంగా తోడ్పాటు అందిస్తున్నామన్నారు. అనంతరం ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసంచారు. ఈ సందర్భంగా చైర్మన్ శివ శంకర్‌ను కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రజల సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని బొమ్మనహాళ్ ఎంపీడీవో విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని శ్రీధర్ఘట్ట గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి చెత్త పుట్టలను అందజేశారు. గ్రామంలో మొత్తం 850 గృహాలకు చెత్త పుట్టలను అందించినట్లు వారు తెలిపారు. ఇంట్లో చెత్తను బయటపడేయకుండా చెత్త పుట్టలో వేయాలని దానిని గ్రీన్ అంబాసిడర్లు తీసుకువెళ్లి చెత్త నుండి సంపద కేంద్రంలో వేస్తారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిందుకు గ్రామంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివన్న, సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన వ్యవసాయ కూలీ కుమార్తె

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ ఫలితాల్లో ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన వి.మౌనిక 84మార్కులు సాధించి వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలైన ఎర్రి స్వామి లింగమ్మ దంపతుల కుమార్తె మౌనిక ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు గ్రామం లోని ఎలిమెంటరీ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నది. చిన్నప్పటినుంచి కోకో ఆటని ఎంపిక చేసుకొని వ్యాయామ ఉపాధ్యాయురాలు కావాలనేదే లక్ష్యంగా శ్రమించి కష్టపడి మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధించింది. మౌనిక టీచర్ గా ఎంపిక కావడంపై తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు, గ్రామంలోని క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-అనంతపురం: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని ఆర్డీవో కేశవ నాయుడు పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత లేని డాక్టర్లు వైద్యం అందించడం ద్వారా కూడా మరణాలు జరగడానికి కారణం అవుతున్నారని ఈ లాంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరిపై సరైన శిక్షలు వేయాలని, హాస్పిటల్స్ పర్యవేక్షణ కూడా సంబంధిత అధికారులు చేయాలని ఇంకెప్పుడు మరణాలు జరగకుండా చూడాలని కోరారు. అనంతరం ఎన్జీవో ప్రెసిడెంట్ భానుజ బాల్య వివాహ రహిత భారతదేశం, ఆడపిల్లగా నాకు బతికే హక్కు ఉంది అనే గోడ పత్రికలను ఆర్డీవో చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్, సి రుసేంద్రబాబు, ఏపీపి తరపు ఎం నాగేశ్వరి , ఆర్డిటి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, పీడియాట్రిక్స్ హెచ్వోడి , డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి, డాక్టర్, ప్రతిభా స్రవంతి పెత్తలాజిస్ట్ హెచ్ ఓ డి, పాల్గొన్నారు.

గిరిజనులపై టిడిపి దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గంలో దళితులు, గిరిజనులపై టిడిపి నాయకుల దాడులు అధికం అయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ పట్టణ ఎస్టీ సెల్ కార్యదర్శి కోలే గుండ్ల శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉరవకొండ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దాడులు అధికం అయ్యాయని పేర్కొన్నారు. ఉరవకొండ మండలం లత్తవరం తండాలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రసాద్ నాయక్ పై టిడిపి కార్యకర్త తులసి నాయక్ తీవ్రంగా దాడి చేశారని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రసాద్ నాయక్ ద్విచక్ర వాహనంలో వెళుతుండగా తులసి నాయక్ ట్రాక్టర్ తో ఢీ కొట్టి అనంతరం దాడి చేయడం హేయమైన చర్యని కోలే గుండ్ల శేఖర్ పేర్కొన్నారు. దళితులు, గిరిజనులపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుందని ఆరోపించారు. దాడులు ఇదే విధంగా కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

ఆంధ్ర కేసరిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయుడని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154 వ జయంతి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. మనమందరం ఇంత ఆనందంగా, సుఖశాంతులతో జీవిస్తున్నామంటే ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలాలేనని అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సమాజం కోసం అంకిత భావం తో పనిచేశారని అన్నారు. ఆయన భారత దేశానికి చెందిన న్యాయవాదని, వలసవాద వ్యతిరేక జాతీయ వాది, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త అని అన్నారు. బ్రిటిష్ పాలనలో ఉన్న మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి గా కూడా ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ నుంచి విడిపోయాక ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రామసుబ్బయ్య, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-అనంతపురం: ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని "వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల" పై తమ తోటి వారికి అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జెసి పాల్గొని అధికారులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆగస్టు మాసానికి సంబంధించి స్వచ్ఛ ఆంధ్ర థీమ్ వర్షాకాల నేపథ్యంలో మాన్సూన్ హైజీన్ అని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించి తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా సంకల్పానికి కట్టుబడి ఉండాలని, తోటి వారికి కూడా "వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మలోల, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్, ఖజానా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొంకల్లు శ్రీఆంజనేయుడిని దర్శించుకున్న తహశీల్దార్

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామ సమీపంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణ చివరి శనివారం కావడంతో కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు,పావగడ,మధుగిరి, తుమకూర్, తదితర ప్రాంతాల నుండి స్వామివారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జలాభిషేకం పాలభిషేకం నెయ్యభిషేకం ఆకు పూజ కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడిబండ తహశీల్దార్ శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు తాహశీల్దా ర్‌కు ఆలయ సంప్రదాయం ప్రకారం పూలహారం శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదం అందజేశారు. మందలపల్లి, పూజారిపల్లి, ఎస్.రాయపుర, కొంకల్లు, గ్రామాలకు చెందిన భక్తులతో పాటు వీఆర్వో రామప్ప, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-గోరంట్ల: కలెక్టర్ టీఎస్ చేతన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంత లక్ష్మీ, గోరంట్ల ఎంపీడీవో నరేంద్రకుమార్ అధ్యక్షతన తహసిల్దార్ మారుతి ప్రసాద్, ఏపీఎం బాబ్జీ, ఎంఈఓ గోపాల్‌లు బాల్య వివాహాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మీ ,బాల్య వివాహ నిర్మూలనలో కమిటీ బాధ్యతలను తెలిపారు. బాల్యవివాహాల నిరోధన అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో 20 సచివాలయం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మీ, సూపర్వైజర్స్ నాగరాణి పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా అడుగులు వేద్దాం

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలలో మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామం సమీపంలో ఉన్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు మడకశిర మార్కెట్ యార్డ్ చెర్మన్ బి.ఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి తెదేపా మండల కన్వీనర్ జి.కె ఈరన్న,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు క్లస్టర్ ఇంచార్జ్ మారుతీ ప్రసాద్,యూనిట్ ఇంచార్జ్ మీసేవా వెంకటేష్ ఇతరులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు అనంతరం పిల్లలతోప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప,డాక్టర్.శివానంద ఇంచార్జ్ ఈఓఆర్డి శ్రీనాథ్, పంచాయతీ కార్యదర్శి బాబురావు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలుపై అవగాహన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల వ్యాప్తంగా ఏర్పాటు మండల వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వినాయక చవితి ఉత్సవాలు నిమజ్జనంపై శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్, ఎంపీడీవో రమణ, ఎస్సై మునీర్ అహ్మద్, ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టితో చేసినటువంటి వినాయక విగ్రహాలని వాడాలి పోలీసుల, విద్యుత్ శాఖ, అనుమతి తీసుకుని వినాయక మంట పాలు ఏర్పాటు చేయాలి రహదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా ఏర్పాటు చేసుకోవాలి ఎలాంటి అల్లర్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి నిమజ్జనం సమయంలో డిజేలు ఎక్కువ సౌండ్ వచ్చే పరికరాలు వాడరాదని మత్తు పానీయాలు సేవించరాదని శాంతియుతంగా క్రమశిక్షణగా ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో జిల్లా 12వ ర్యాంక్

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కె.జి.ఎస్ పాళ్యం గ్రామానికి చెందిన వెంకటేష్ పద్మావతి కుమారుడు చంద్రశేఖర్ శుక్రవారం విడుదలైన డీఎస్సీ మెరిట్ లిస్టులో జిల్లా 12వ ర్యాంకు సాధించి సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సాధించాడు. ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులు తన స్నేహితులు జిల్లా 12వ ర్యాంక్ సాధించి ఉద్యోగాన్ని సంపాదినందుకు అతనికి శుభాకాంక్షలు వెల్లువత్తాయి. ఈ క్రమంలో గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు.

విద్యార్థులకు డైరీల పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ: ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి, ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని గుట్టూరు గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదివే విద్యార్థులందరికి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్ మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సవితమ్మ ప్రజలకు, విద్యార్థులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10,000 డైరీలను విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారా యణ,తరపున 6,7 తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు డైరీలను పంపిణీ చేయడం జరిగింది.

లే ఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుడిబండ: లే ఔట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) స్కీమును సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ తెలిపారు. అనుమతి లేకుండా మండల కేంద్రంలో మలంతలోని ఇతర ప్రాంతాలలో లే ఔట్ వేసి ఇంటి స్థలాలను విక్రయించేవారు. ఈ ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.26-7-2025 నుండి 25-10-25 లోపు రెగ్యులరైజేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎకరా లేఔట్ వేస్తే అందులో 10 సెంట్లు ను విడవాల్సి ఉంది. అది లేకుండా అనుమతి లేకుండా లేఔట్ వేస్తే. వారికి ఇబ్బందులు తప్పవని తెలిపారు. అనాథరైజ్డ్ గా లే ఓట్లు వేస్తే వారికి ఇబ్బందులు తప్పవని రెగ్యులరైజేషన్ చేసుకునే ఎడల 14 శాతం టాక్స్‌ను లే ఓట్లు వేసినవారు చెల్లించావలసి ఉంటుంది.అదే రెగ్యులరైజేషన్ చేసుకుంటే ఏడు శాతం టాక్స్ చెల్లిస్తే చాలు అన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులదే

ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్య సాయి: సత్యసాయి జిల్లా కొత్తచెరువు సత్య సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల బాధ్యత అన్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాస్కర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని రెండవ కరువు జిల్లాలో మీరు నివసిస్తున్నారని ఈ జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులను చట్టాలను తెలుసుకొని జీవించాలని ప్రకృతిని పరిరక్షించుకోకపోతే కరువు కోరల్లో చిక్కుకొని వలసలు వెళ్లాల్సి ఉంటుందని తద్వారా మనిషి హాయిగా జీవించే హక్కును కోల్పోతాడని వారు తెలియజేశారు. ఇది గమనించిన భాస్కర్ నాయుడు ఇప్పటికే 50 లక్షల పైచిలుకు చెట్లను నరకకుండా ఉమ్మడి జిల్లాల ప్రజల సహకారంతో కాపాడి ఉంటామని, లక్షల ఎకరాలు అడవులు అగ్నికి ఆహుతి అవుతున్నాయని వాటిని కాపాడుకోవాలని తెలియజేశారు జీవనాధారమైన ప్రకృతిని కాపాడుకొనుటకు మీరు కూడా సన్నద్ధంకావాలని ఎక్కడైనా చెట్లు నరుకుతూ ఉంటే అనుమతి పత్రాలు అడిగి లేని పక్షంలో నిలువరించాలని లేదా సమాచారం అందించాలని తెలియజేశారు. కొంత మంది స్వార్థపరుల అక్రమ కలప దారుల వల్ల జిల్లా ప్రజలందరూ నష్టపోవడం సమంజసం కాదన్నారు. కనుక ప్రకృతి పరిరక్షణ కోసం పోరాటం చేయాలని రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం



విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన రామప్ప లక్ష్మీనారాణమ్మల కుమారుడు రామాంజులు డీఎస్సీ నందు ఎంపికయ్యాడు. ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయునిగాపని చేస్తూ పట్టు దళతో కష్టపడి తన భవిషత్తు ను నిలబెట్టు కోవాలని ధ్యేయం తో రాత్రి అనగా పగలు అనగా కుటుంబ సమస్యలు పక్కన పెట్టి తన అస్యన సాధన కోసం కస్టపడి డీఎస్సీ నందు జిల్లా వ్యాప్తంగా 35,జోనల్ రాంక్ 143 ర్యాంక్‌తో ఉద్యోగం సంపాదించాడు. తమ బిడ్డకు ఉద్యోగం వచ్చినందుకు తల్లితండ్రుల విద్య నేర్పిన గురువులు తన తోటి స్నేయితులు సలహా దారులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. యువత బాగా చదివి తమ గ్రామానికి విద్య చెప్పిన గురువు లకు తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ప్రతి విద్యార్థికి తెలియజేస్తున్నానన్నారు. నేను ఈ ఉన్నత స్థానానికి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఆదినారాయణ అధ్యక్షతన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర పై ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి.ఎన్.మస్తానప్ప ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. బి.వెంకటరాముడు, ఎం పరమేష్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సిరాజ్ అలీ ఖాన్, హిందీ అధ్యాపకులు జె .కృష్ణవేణి, కెమిస్ట్రీ అధ్యాపకులు సుజాత, ఫిజిక్స్ అధ్యాపకులు రాజేష్, ఇంగ్లీష్ అధ్యాపకులు ఎస్.నారాయణస్వామి కంప్యూటర్ అధ్యాపకులు ఎం. సుధాకర్, గణిత శాస్త్ర అధ్యాపకులు కే.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ఆర్డిఓ కార్యాలయం భువన విజయం భవనం నందు పట్టణము నందు, గ్రామీణ ప్రాంతాలలో రాబోయే వినాయక చవితి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని డీఎస్పీ నర్సింగప్ప ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సమయానం పాటిస్తూ శాంతియు తంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇతరులకు ఇబ్బంది కలగచేయకుండా పండుగ చేసుకోవాలని తెలిపారు. ఈ యొక్క పండుగ జరుపుకోవడానికి వినాయక విగ్రహాలు ఏర్పాటు నిమజ్జన కార్యక్రమానికి పోలీసు నియమ నిబంధనలు పాటించాలని వారి యొక్క అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాఘవన్, తాసిల్దార్ స్వాతి, కమిషనర్ సతీష్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, ఇతర పోలీస్ సిబ్బంది శాంతియుత కమిటీ సభ్యులు పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో మురుగు కాలువలు డ్రైనేజ్ కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిలువ ఉండకుండా దోమలు చేరకుండా జాగ్రత్త వహించాలని అలాగే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేయాలని తెలియజేశారు అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలోని పురవీధులకుండా ర్యాలీ నిర్వహించారు. అలాగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప, పిఈటి అజారుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ యోగానంద,విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన పరిసరాలు

సమాజ అభివృద్ధికి పునాది

విశాలాంధ్ర-ధర్మవరం: పరిశుభ్రమైన పరిసరాలు సమాజ అభివృద్ధికి పునాది అవుతుందని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ హైస్కూల్లో స్వచ్ఛత పర్యావరణ పరిరక్షణ అనే కార్యక్రమాల్లో విచ్చేసి విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులందరూ కూడా ఈ వయసులోనే శుభ్రత పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో సమాజానికి దేశానికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. స్వచ్ఛంధ్రా లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. కమిషనర్ ప్రమోద్ కుమార్ ,హెడ్మాస్టర్ రాంప్రసాద్, పిడి అశ్విని, ప్రేమ బాయి ప్రవీణ ఇన్చార్జ్ విజయలక్ష్మి, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, సందా రాఘవ తదితరులు పాల్గొన్నారు.

దానాలలో కన్నా అన్నదానం గొప్పది

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల క్రాస్‌లో ప్రతి శనివారం ఋష్య శృంగ మహాముని శ్రీ రంగ రాయల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామ్ చరణ్ యాదవ్ తెలిపారు. శనివారం ఋష్య శృంగ మహాముని భక్తులు సోదనపల్లి గ్రామానికి చెందిన ఈడిగ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులు అన్నదానం చేయించారు. అనంతరం ఈడిగ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి భక్తుడైన ఈడిగ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులు భక్తులు సమక్షంలో రష్యాస్యంగా మహాముని సేవా సమితి సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు. స్వామివారి జ్ఞాపకార్థం స్వామి వారి చిత్రపటం అందజేశారు. ప్రతి శనివారం ఈ అన్నదాన కార్యక్రమానికి కూరగాయలు గోవిందరాయన పేట గ్రామానికి చెందిన ఏకుల ఆది అందిస్తున్నందున ఆయనకి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న వారు ఆటో రుషింగమయ్య పత్రా తిరుపతయ్య, రాముడు, పత్ర ప్రసాద్,నారాయణస్వామి, వడ్డే ఆదినారాయణ, రవి, బండమీద పల్లి జయరాం, గురుస్వామి, రమణయ్య యాదవ్, శింగనమల శంకర, బెస్త రామంజి, బెస్త సంజీవులు, గంగరాజు, శేషు, తదితరులు పాల్గొన్నారు.

వినాయకచవితి వేడుకలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - బొమ్మనహళ్ : వినాయక చవితి నేపథ్యంలో గణనాథుడి విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని బొమ్మనహళ్ ఎస్సై నబి రసూల్ చెప్పారు. శనివారంబొమ్మనహాల్ పోలీసుస్టేషన్లో విలేకరులతో మాట్లాడారు.. వినాయక విగ్రహాలను వివాద స్థలాలు, ట్రాఫిక్కు అంతరాయం కలిగే ప్రదేశాల్లో ఏర్పాటు చేయరాదన్నారు. మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ పండుగను జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్తమ తహసీల్దార్ షేక్షావలిని సన్మానించిన రేషన్ డీలర్లు

విశాలాంధ్ర-రొళ్ల: 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 15న ఉత్తమ తహసిల్దార్‌గా పురస్కారం అందుకున్న విషయం తెలిసిందే అందులో భాగంగా శని వారం స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ షేక్షవాలిని డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఉత్తమ తహసీల్దార్‌గా సేవలందించిన షేక్షావలికి పెనుకొండ ఆర్డీవో కార్యాల యంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం నాయుకులు దొడ్డేరి ఉమేష్, నారాయణప్ప పిల్లిగుండ్లు,నరసప్ప నాగరాజు, సిద్దప్ప,శ్రీరామి రెడ్డి ప్రకాష్ తదితరులు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించి మండల ప్రజలతో మమేకమైన తహసీల్దార్ షేక్షవాలిని ఉత్తమ అధికారిగా గుర్తించి ఉత్తమ అవార్డులు అందిందని వారి సేవలు కొనియాడారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర- పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛందర ప్రోగ్రామ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కే.సుదర్శన్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిలువ ఉండడం వల్ల దోమలు చేరి అవి గుడ్లు పెట్టి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుందని నీళ్లు నిలువ ఉండకుండా దోమలు చేరకుండా జాగ్రత్త వహించాలని పిల్లలకు తెలియజేశారు అలాగే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేయాలని పిల్లలకు తెలియజేశారు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు మరియు పిల్లల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.సుదర్శన్ అధ్యాపకులు ఎస్ ఎన్ మూర్తి, రామచంద్రయ్య, చాంద్ బాషా, ఎన్ఎస్ఎస్ పిఓలు డి.శివన్న, కే రవికుమార్, ఎం శ్రీలేఖ పాల్గొన్నారు.